# చిన్న మనసు

రచన:
శ్రీ ఎ. వి. సీతారామమూర్తి, బి.ఎస్‌సి.

పిల్లల్ని సరియైనరీతిలో పెంచడం చాల కష్టం. అది ఒక విద్య-నేర్పు వుండాలి. పెద్దవారంటే వారికి అభిమానం వుండాలి, భయమూ వుండాలి. ఏ సమయంలో ఎలా మసలుకోవాలో కూడ వారికి తెలియాలి - అందుకు ఆ క్రమశిక్షణ భారమంతా పెద్దవారే వహించి శ్రద్ధ తీసుకోవటం చాల అవసరం.

మా 'చిన్నం'టే నా కెంతో అభిమానం, యిష్టమూను. ఎందుకంటే నాతర్వాత ఒక్కడే గనుకా - పసివాడూ కాబట్టి - కానీ పెద్దవాడి వైనందుకు నా అభిమానమంతా ముద్దులోకి మార్చి కుర్రాణ్ణి మొద్దుగా చేయకూడదని నా అభిప్రాయం. తెలివైనవాడు కాబట్టి ఆ తెలివి, ఆ చురుకూ అన్నివిధాలా రాణించాలి. ఒక్క మార్కులలోనేకాక కళాత్మకంగా వారి అభిరుచులు ఎదగాలనీ, మనుష్యులమధ్య నడవడిక, లోకజ్ఞానం వాడికి పూర్తిగా తెలియాలని, అలా మనసు ఇష్టాయిష్టాలు అభివృద్ధి చెందాలనీ నా కోరిక! చిన్నకూడ నా అభిప్రాయాలకు విరుద్ధంగా పోడు కొన్ని సమయాలలో తప్ప! అప్పుడుకూడ వాడి నడవడికలో మార్పుండకూడదనే నా పట్టుదల.

ఇరుకు పట్నాల్లో యిరుకైన గదుల్లో వుంటూన్న మా యింటి కోసారి బంధువులొచ్చారు-చలికాలం దగ్గరౌతూన్న రోజుల్లో!! చిన్నతోటి వయసుకల పిల్లలు నలుగురున్నారు. ఏకాలమైనా నాల్గు గోడలమధ్యే రాత్రులు మిగిలిపోవడానికి అలవాటుపడ్డ నేను చిన్నను కూడ యింట్లోనే నిద్రపొమ్మన్నాను - చలికి యిరుకుకు ఎక్కడ బాధపడతాడో అని. అంతా బయటకు జేరారు! పట్నవాసంలో పక్కలు-నాల్గు వాటాలమధ్య మిగిలిన చోటులో పక్కలు!! చిన్నకు తోటి పిల్లలతో కబుర్లు చెప్పుకోడమంటే ఎంతో సరదా. అందుకే వాడు ముఖ మదోలా మార్చేశాడు నా మాటకు - కానీ పక్కలు చాలకపోవటాన్నీ, పిల్లలందరకూ ఒక్క దగ్గరే వేయటాన్నీ నా నిశ్చయం మార్చదల్చుకోలేదు. అంతా కల్సి యేదో గొడవచేస్తారని. కానీ చిన్నమాత్రం తక్కువవాడా? నా పట్టుదల తెలిసికూడ నిరాకరించాడు. లోపల పడుకుండేటట్లయితే పరుపు మంచం కావాలని పట్టుబట్టాడు - అందరిలో ఎక్కడనుండి వస్తుంది? తెల్సికూడ అలా ప్రవర్తించాడు తన సరదాకు అడ్డొచ్చాననని.

అంతమందిలోనూ పైగా బంధువుల ఎదుట నా మాటను వాడు నిరాకరించడం, పెంకిగా పట్టుబట్టడం నాకు నచ్చలేదు. కానీ వాడిలోని పంతం నేను చాలసార్లే చూశాను-కానీ యీసారి నా అధికారం పెరిగింది.

'నువ్వీరోజు యింట్లోనే పడుకోవాలి!' అని ఆజ్ఞ విధించి రెండో వైపుకు తిరిగి పడుకున్నాను. చదువుకుంటూ - నా మనసంతా వాడిమీదే వుంది-ఏంచేస్తాడోనని! చాలసేపు కూర్చున్నట్లే వుండి వెళ్ళిపోయాడు. కొంతసేపైయ్యాక,

వాడిని వాకిట్లో పడుకొని వుండగా చూశాను-నా కోపం అవధులు దాటింది. ఎప్పుడూ నా మాట కాదననివాడికి యింత ధైర్య మెలా వచ్చిందో అర్థంకాలేదు. అందుకే పిల్లలు పది మందిలో తిరగడంవల్ల మంచిసీ చెడుసీ కూడ నేర్చుకుంటారు.

లోపలికి కేకేసి చివాట్లు పెట్టాను - వాడు తలొంచుకున్నాడు. 'వద్దంటే ఎందుకు వెళ్లావు?' అని గద్దించాను - సమాధానం లేదు - యింకా పైనే పడుకుంటానని మొండిచేశాడు.

నిద్ర వచ్చేవరకు తీసి చదువు - అన్నాను. మరెలా శిక్షించాలో తెలియక - ఏడుస్తూ పుస్తకం తీసే వాడిని చూస్తే జాలేసింది. కానీ ఆ సమయంలో నా పట్టుదలకు, హోదాకీ అధిక స్థానమిచ్చాను నాలో. అలా వదిలేస్తే పిల్లలు వాళ్ళ యిష్టప్రకారంగా తిరిగి పాడౌతారని నా నమ్మకం! అలా అని నిర్భంధించనుకూడ! కానీ యీ విషయంలోనే అలా అయింది-చెప్పినపని చేయకపోయినా శిక్ష అధికంగా వుండకూడదు. వారి మనసులో అది తప్పన్న భావన కలగాలి-అప్పుడే ఆ శిక్షకు విలువ!

పుస్తకం పట్టుకుని కూర్చున్నా వాడి కళ్లంట కన్నీరు ధారాపాతంగా కారుతూనే వుంది. వెక్కిళ్ళు లేవు-గగ్గోలు లేదు. కేవలం చదువు తున్నాడనికూడ నేననుకోలేదు. వాడి మన స్సంతా నామీదే వుంటుందని నాకు తెల్సు! నేను విధించిన ఆ శిక్షకు నన్నెంత నలిపి పిప్పి చేయాలని ఆలోచిస్తున్నాడో! పసి హృదయా లలో కలిగిన రోత జీవితాంతం నిల్చిపోతుంది ఒక్కొకప్పుడు. చిన్న విషయంలో అలా జరగ కూడదనీ వాడి ప్రవర్తన, నడవడిక మారాలనీ నా అభిప్రాయం.

పైకిపోయి పడుకుంటాను-అన్నాడు కళ్ళు తుడుచుకుని కొంతసేపటికి. కళ్ళు ఎరుపెక్కి-యి-రెప్పలు వుబ్బాయి కొద్దిగా-వెళ్ళి పొమ్మనాలనే అనిపించింది. కానీ నే చెప్పినది చేయనందుకు విడిచిపెట్టాలనిపించలేదు - కక్ష కొద్దీకాదు - అటువంటి తప్పు ముందెన్నడూ చేయకూడదని. అలాగని నాకు అన్ని విషయ ములలోనూ విధేయుడై వుండాలనికూడకాదు. నమ్రతగా మంచిగా వుండే అలవాట్లు వాడిలో వృద్ధిచెందాలనే నా తపన! నిశ్శబ్దంగా వూరు కున్నాను-చాలసేపు వాడలా చదువుతూనే వున్నాడు. నాకు నిద్ర ముంచుకొస్తోంది. చిన్న నా ఆజ్ఞకోసం ఎదురుచూస్తున్నాడు - నిజంగా జాలికలిగింది నాకు. చిన్న విషయానికికూడ అలా శిక్షించినందుకు నాపై నాకే అసహ్య మేసింది. కానీ అది వ్యక్తం చేయకూడదు-ముఖ్యంగా పిల్లలపట్ల.

'వెళ్ళి నిద్రపో-' అన్నాను చివరకు. లేచి వెళ్లిపోయాడు కళ్ళు తుడుచుకుంటూ-నేను చాల బాధపడ్డాను-వాడి ఆనందానికి ఆటంక మైనందుకు. ఆలోచనలు నన్నొక పరిధిలో వుండనీయటంలేదు - చాల రాత్రివరకూ నిద్ర లేదు.

'బిడ్డల శిక్షణ' నిజంగా ఒక విద్య. పిల్లల మనస్తత్వాలను యిష్టా యిష్టాలనూ తెల్సు కుని పెద్దలు జాగ్రత్తపడాలి - అతి గారాబం చాలా అపాయం. అదుపాజ్ఞలు అసలు

(తరువాయి 11వ పేజీలో)

నముల ననుభవించుచూ, సజీవ దహనానికి ఎదురుచూస్తున్నాడు.

చితిపై పరుండిన నిజాముల్కుకు ఆనాడు దయానందస్వాములు వారన్నమాటలు జ్ఞప్తికి వచ్చాయి. 'నీ మరణానంతరము వరకూ నీ అదృష్టవంతుడవు జానో కాదో చెప్పడం మూర్ఖత్వం అవుతుంది. ఇప్పటికి యతీంద్రుల మాటల్లోని యథార్థాన్ని గ్రహించగలిగాడు. ఒక్క ఉదుటన 'స్వామీ! స్వామీ! స్వామీ! అరిచాడు.

సుల్తాను అతని కేకలకు విస్మయ మందాడు. అతని అరుపులకు సంజాయిషీ చెప్పమని బలవంతపరచాడు. నిజాముల్కు చెప్పినదంతా విని యతి మాటలు తనకు కూడ అన్వయిస్తాయనితలచాడు 'నేడు నేను అధికారములో యున్నాను. గనుక ఇతనిని వధింపచేయుచున్నాను. రేపు ఇంకొకరు నన్ను జయించి నన్నుకూడ ఇక్కట్ల పాల్జేయరని నమ్మక మేమున్నది?


సుల్తానులో క్రితం క్షణంవరకూ యున్న విజయోత్సాహం, పైశాచిక ప్రకృతి 'దిగ్గున' దిగిపోయాయి. నిజాముల్కును బంధ విముక్తునిచేసి అతని రాజ్యము అతని కిచ్చివేసి తన రాజ్యమునకు తాను మరలిపోయెను. తరువాత వారు స్నేహితులవలె మెలగుచూ, రాజ్యకార్యములు నిర్వర్తించుచూ యుండిరి.

(8వ పేజీ తరువాయి)

మంచివికావు! కానీ కొన్ని విషయాలలో కొందరిపట్ల తప్పవుమరి!

చిలుకను తెచ్చి బంగారు పంజరంలో పెట్టినా ఆనందించదు - తన స్వేచ్ఛకు భంగం వాటిల్లేపని మన కిష్టమైనదైనా దానికి సంతోషమూ లేదు - శాంతీ, సుఖము లేని ధనం విలువ దండగ.

'చిన్న' విషయంలో కూడ అంతే అనిపించింది-వారందరిమధ్యా యిరుకున కాక ప్రత్యేకంగా పడుకోవాలని నా కోరిక! కానీ ఆ అందరి మధ్యనే, ఆ యిరుకులోనే వాడికానందం వుంది-అందుకే వాడిలో అంత పట్టుదల! ఆనందం, స్వేచ్ఛకోసం పిల్లలుకూడ ఎదిరించడానికి సిద్ధపడతారన్నది నిజమనిపించిందా క్షణాన.




Manufacturing ¾ H.P. 20 H.P.,—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P. 3 Phase ½ HP. to 2 H.P.

*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1.
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St., Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s. Vijai Agencies 24, Market Road, Secundarabad-3.

*Agents for Cuddapah Dt:*—

M/S. V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A.P.)